# విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము

**పత్రికా ప్రకటన** **తేది.21-04-2018.**

**"ఫోరం ఫర్ చైల్డ్ రైట్స్ మరియు నగర పోలీస్ బాల మిత్ర మరియు చైల్డ్ లైన్ -1098 వారి ఆధ్వర్యంలో బాలలపై జరుగుతున్న హత్యచారాలను నిరసిస్తూ క్రొవ్వత్తుల ర్యాలీ"**

ది.21.04.2018వ తేది విజయవాడ ఇందిరాగాంధీ మునిసిఫల్ స్టేడియం వద్ద నుండి స్టేట్ గెస్ట్ హౌస్ వరకు విజయవాడ ఫోరం ఫర్ చైల్డ్ రైట్స్, నగర పోలీస్ బాల మిత్ర మరియు చైల్డ్ లైన్-1098 వారి ఆధ్వర్యంలో దేశంలో బాలబాలికలపై జరుగుతున్న లైంగిక దాడులను నిరసిస్తు విజయవాడ నవజీవన్, సి.ఎస్.ఐ, అరుణోదయా, యస్.కె.సి.వి చిల్డ్రన్స్ ట్రస్ట్ వారిచే ర్యాలీని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిదిగా విజయవాడ నగర జాయింట్ పోలీస్ కమీషనర్ శ్రీ టి.కాంతి రాణా ఐపిఎస్ గారు జెండాను ఊపి ఈ ర్యాలీని ప్రారంభించడం జరిగింది.

ఈ సందర్భంగా నగర జాయింట్ పోలీస్ కమీషనర్ గారు మాట్లాడుతూ పోరం చైల్డ్రైట్స్ కృష్ణాజిల్లా వారి ఆధ్వర్యంలో ఈ ర్యాలీ ద్వారా ప్రజలకు దేశంలో బాలబాలికలపై జరుగుతున్న లైంగిక దాడులు గురించి అవగాహన కల్పించడం ఇది మంచి విషయమని, బాలబాలికలపై వచ్చు ఫిర్యాదులు పోలీస్‌స్టేషన్‌లో త్వరిత గతిని పరిష్కరించడం జరుగుతుందని, విజయవాడ నగర పోలీస్ కమీషనర్ గారి సహకారంతో బాల మిత్ర, ఆపరేషన్ ముష్కాన్ వంటి వినూత్న కార్యక్రమాలను చేపట్టడం జరిగిందని, బాలబాలికలు బాగా చదువుకుని ఉన్నతస్థాయికి ఎదగాలి అని కోరారు.

ఈ కార్య క్రమంలో నార్త్ జోన్ ఏ.సి.పి శ్రీమతి కె.శ్రావణీ గారు అక్కడకు వచ్చిన బాలలు మరియు బాలికల చేత ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో 300 మంది నవజీవన్, సి.ఎస్.ఐ అరుణోదయా, యస్.కె.సి.వి చిల్డ్రన్స్ ట్రస్ట్ బాలలు మరియు బాలికలు పాల్గోన్నారు.

ఈ కార్యక్రమంలో నగర జాయింట్ పోలీస్ కమీషనర్ శ్రీ టి.కాంతి రాణా ఐపిఎస్, లా & ఆర్డర్ 1 డిసిపి డా॥ శ్రీ గజరావు భూపాల్ ఐపిఎస్ గారు, లా అండ్ ఆర్డర్-2 ఇంచార్జ్ ఏడిసిపి శ్రీ షేక్ నవాబ్ జానీ గారు, నార్త్ జోన్ ఏ.సి.పి శ్రీమతి శ్రావణీ గారు, సెంట్రల్ జోన్ ఏ.సి.పి శ్రీ సత్యానందం గారు, సౌత్ జోన్ ఏ.సి.పి శ్రీ శ్రీనివాస్ గారు, మాచవరం ఇనెస్పెక్టర్ శ్రీమతి సహేరాగారు, విజయవాడ సిటి చైల్డ్‌లైన్ కోఆర్డినేటర్ అరవ రమేష్, నవజీవన్ బాల భవన్ ఎస్.బాలసౌరి గారు, కేర్ అండ్ షేర్ నోయల్ హరిపాల్ గారు ఇతర సిబ్బంది మరియు 300 మంది నవజీవన్, సి.ఎస్.ఐ అరుణోదయా, యస్.కె.సి.వి చిల్డ్రన్స్ ట్రస్ట్ బాలలు మరియు బాలికలు పాల్గోన్నారు.

--x--